**Kisan Mela in collaboration with ICAR-NMRI Hyderabad under DAPSC (SCSP)**

**Name of the activity :** Kisan Mela in collaboration with ICAR-NMRI Hyderabad under DAPSC (SCSP)

**Participants type &no:** Farmer's & 400

**Date :** 28 -03-2023

**Place:** Mallampally village,Mulugu district.

**Activity :**

1. KVK Mamnoor organised Kisan Mela in collaboration with ICAR-NMRI Hyderabad under DAPSC (SCSP)

2. Dr. N. Rajanna welcomed all dignitaries and briefed about mandated activities and different demonstrations conducted by KVK Mamnoor to farming community.

2. Sri Y.V. Ganesh garu honourable Additional collector, mulugu attended as chief guest along with other guests Dr. Shiek N Meera, ICAR ATRAI ZONE -X, Director. Dr.M.Mahendar Director of Extension, Dr. Barbudhe, Director of ICAR-NMRI and Dr Baswareddy, Principal scientist, NMRI, Dr Vijay Bahaskar, DVAHO, mulugu district and animal husbandry department doctors attended this program.

3. Firstly chief guests visited the Livestock stalls consisting of Gir cow, Jersey, Nellore ram, backyard poultry, fodder grasses, honey bee rearing equipment s and different agriculture organic preparations, Stalls of Fishery department and other private pharmacy companies.

3. All the guests along with Dr N. Rajanna Pc & head, kvk mamnoor inagurated the program by lightening the lamp.

4.Pamphlets on Care and Mangement of Pregnant animals and clean milk production were released by ATARI Director

5. Then dignitaries spoken about the work done by KVK Mamnoor and appreciated KVK, Mamnoor for their efforts and carrying out the different activities which are helpful to farming communities and urged farmers to utilise the services of KVK.

6. Dr Shaik N Meera Director, ATARI- X appreciated the diversified activities being carried out by KVk and informed gathering that there is possibility of getting 120 new KVK in near future and urged the farmers to take up integrated farming, branding of the products produced to get the opportunity to sale products in international markets

7. Animal Health camp was conducted in Jakaram village in the morning and treated 51 animals

# మామునూరు కెవికె ఆధ్వర్యంలో కిసాన్ మేళ

**ములుగు బ్యూరో,మార్చి28(జనంసాక్షి):**–పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం,జాతీయ మాంసాభివృద్ధి సంస్థ హైదరాబాద్,మరియు పశుసంవర్ధక శాఖ ములుగు జిల్లా సహకారంతో కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న అధ్యక్షతన మల్లంపల్లిలో కిసాన్ మేల నిర్వహించడం జరిగింది. ఈ కిసాన్ మేలకు ములుగు జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ ముఖ్య అతిథిగా,డాక్టర్ షేక్ మీరా,సంచాలకులు అటారి,పదవ జోన్ హైదరాబాద్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తర్వాత పాడి పశువుల పోషణలో మెలకువలు మరియు స్వచ్ఛమైన పాల ఉత్పత్తికి తీసుకోవలసిన జాగ్రత్తలు అనే కరదీపికను అతిథులు విడుదల చేయడం జరిగింది. కిసాన్ మేలకు ముందుగా జాకారం గ్రామంలో పశువైద్య శిబిరాన్ని కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ప్రారంభించారు. ఇందులో సుమారుగా 51 పశువులకు గర్భకోశ వ్యాధులకు శిక్ష నిర్వహించడం జరిగింది. అదనపు కలెక్టర్ వైవి గణేష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో పాడి పరిశ్రమకు చాలా అవకాశాలు ఉన్నాయని రైతులు,శాస్త్రవేత్తలు సూచించిన ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటించాలని మరియుమహిళా రైతులు ఈ పెరటి కోళ్లలో అనువైనటువంటి రాజశ్రీ కోళ్ల పెంపకం పైన శ్రద్ధ చూపాలని అన్నారు. డాక్టర్ షేక్ మీరా, సంచాలకులు అటా హైదరాబాదు వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెడుతున్నటువంటి ప్రకృతి వ్యవసాయం మరియు సేంద్రియ వ్యవసాయం పట్ల రైతుల శ్రద్ధ చూపాలని తెలియజేశారు. కెవికే శాస్త్రవేత్తలు ములుగు జిల్లాల్లో 4500 రాజశ్రీ కోళ్లను పంపిణీ చేశారు. ఇవి దేశవాళీ కోళ్ల కన్నా అదనంగా గుడ్లను ఇస్తాయని తెలియజేశారు,అదేవిధంగా ఈ జిల్లాలో చేపల పెంపకానికి చాలా స్కోప్ ఉంది కాబట్టి రైతులని చేపల పెంపకం వైపు మళ్ళించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వము సుమారుగా 120 నూతన కెవికెలను ఏర్పాటు చేయబోతుందని అందులో పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలానికి రెండు నుంచి మూడు కెవికే లు రావడానికి ఆస్కారం ఉందని తెలియజేశారు. అదేవిధంగా ములుగు జిల్లాలో రాబోయే రోజుల్లో గిరిజన ఉపప్రణాలకి కింద గుర్తించి నిధులు సాంక్షన్ చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. డాక్టర్ మల్లం మహేందర్ విస్తరణ సంచాలకులు రైతులు కెవికె సేవల వినియోగించుకోవాలని ఉమ్మడి జిల్లాలో శాస్త్రవేత్తలు చేస్తున్నటువంటి సేవలు స్లాగనీయమని కొనియాడారు. డాక్టర్ విజయభాస్కర్ పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ కేవీకే ద్వారాజగ్గన్నపేట,పులిగుండం,పోట్లాపూర్, చిట్యాల మరియు బండారుపల్లిలో పెరటి కోళ్ళ పెరటిలో పెంచుకునేటువంటి కోళ్లను పంపిణీ చేయడం జరిగిందని అవి ఇప్పుడు గుడ్లు కూడా పెడుతున్నాయని తెలియజేశారు. కిసాన్ మేళలో





ప్రదర్శనకు పెట్టినటువంటి నెల్లూరు గొర్రె పొట్టేలు,రాజశ్రీ కోళ్లు మరియు కె.వికే వారు పెట్టినటువంటి వివిధ రకాలైన పశుగ్రాసాలు రైతులను విపరీతంగా ఆకర్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మాంసాభివృద్ధి సంచాలకులు డాక్టర్ బార్ బుద్దే,డాక్టర్ బసవ రెడ్డి,స్థానిక సర్పంచ్ కుమారస్వామి, శాస్త్రవేత్తలు అరుణ జ్యోతి సౌమ్య, హనుమంతరావు,సంవర్ధక సహాయ సంచాలకులు కరుణాకర్,రవీందర్, వెంకటేష్,స్థానిక పశువైద్యాధికారి శ్రీధర్ రెడ్డి డాక్టర్ నరసింహ,డాక్టర్ నవత ములుగు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

జనంసాక్షి 29 Mar 2023 | Page 6
epaper.janamsakshi.org



